విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

సచివాలయ ఉద్యోగుల వివరాలు అందజేయాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో పని సర్దుబాటుకు సచివాలయ ఉద్యోగుల వివరాలను సంబంధిత శాఖాధి పతులు వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశిం చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సచివాలయ ఉద్యోగుల శాఖాధిపతులతో సమావేశమై సచివాలయ ఉద్యోగులను రేష్నలైజేషన్ ప్రక్రియలో సర్దుబాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది కొరత ఉన్న సచివాలయాలకు ఇతర సచివాలయాల నుండి సిబ్బందిని రేష్నలైజేషన్ ప్రక్రియపై పని సర్దుబాటుకు నియమించాలన్నారు. ఇందుకు సచివాలయాల వారిగా ఆయా శాఖాధిపతులు సిబ్బంది వివరాలను వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వార్డు సచివాలయాల్లో సిబ్బంది వివరాలను ఆయా మున్సిపల్ కమిషనర్లు, గ్రామ సచివాల యాల సిబ్బంది వివరాలను ఆయా శాఖాధిపతులు వెంటనే జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారికి అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పా రావు, డిపిఓ జీవీకే మల్లికార్జునరావు, డిఏఓ జెడ్.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఓ డి.మహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కె.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 39,574 స్వయం సహాయక సంఘాల పొదుపు సంఘాల ఖాతాలకు జమ

3,89,801 మంది మహిళలకు 362.59 కోట్లు లబ్ది

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో 39,574 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 3,89,801 మంది మహిళలకు వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత కింద రూ. 362.59 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. అనంతపురం జిల్లా ఉరవకొండ బహిరంగ సభ నుంచి మంగళవారం వైఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడత నిధులు నేరుగా స్వయం సహాయక పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ జమచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 6,394.83 కోట్లు నేడు వారి ఖాతాల్లో ముఖ్యమంత్రి జమ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, డిఆర్‌డిఏ పిడి డాక్టర్ ఆర్. విజయరాజు, మెప్మా పిడి ఇమ్మానియేల్, పలు స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ 39 వేల 574 స్వయం మహిళా సంఘాలకు రూ.362.59 కోట్ల విలువైన మెగా చెక్కును అందజేశారు.

ప్రేరేపిత రహిత ఎన్నికలకోసం పర్యవేక్షణ పటిష్టపరిచేందుకు ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్

విశాలాంధ్ర-ఏలూరు: ప్రేరేపిత రహిత ఎన్నికలకోసం పర్యవేక్షణను మెరుగుపరిచేందుకు భారత ఎన్నికల సంఘం ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్ నిర్వహణ తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఏలూరు జిల్లా కలెక్టరేట్ ఎన్ఐసి నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, పోలీస్, రవాణా, ఎక్సైజ్, అటవీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్ లో పొందుపరిచిన వివిధ అంశాలను ఈసిఐ ఐటీ విభాగం అధికారులు వివరించారు. గత ఏడాది దేశంలో 5 అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ విధానాన్ని వినియోగించినట్టు తెలిపారు. ఈ విధానం అనేక రకాల రాష్ట్ర, కేంద్ర ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల ద్వారా ఫీల్డు నుంచి వచ్చే సీజర్లపై నిజసమయ నవీకరణకోసం ఒక సాంకేతిక వేదికగా నిలిచింది. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల వేళ అక్రమంగా తరలించే నగదు, మద్యం, డ్రగ్స్, ఉచిత బహుమతులు, విలువైన వస్తువులను సీజ్ చేసేందుకు ఈఎస్ఎంఎస్ సిస్టమ్ యాప్ ఎంతో దోహద పడుతుందన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ ఎం.జె.వి. భాస్కరరావు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జెడి ఎన్ సూర్యచంద్రరావు, వాణిజ్య పన్నులశాఖ జాయింట్ కమిషనర్ డి. శ్రీలక్ష్మి, డిప్యూటి కమిషనర్ డి. రామబాబు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు కలెక్టరేట్‌లో మంగళవారం ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీని ఆవిష్క రించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ కె. కేదారేశ్వరరావు, ఈఈ యం.వి.రమణ మూర్తి, జెఏసి చైర్మన్ చోడగిరి శ్రీనివాస్, పిఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వీరబాబు, పలువురు పిఆర్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

పెదతాడేపల్లి గురుకుల పాఠశాల బ్యాండ్‌కు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం రూరల్: జాతీయ స్థాయి పాఠశాల బ్యాండ్ పోటీల్లో పెదతాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ బి.రాజారావు మంగళవారం తెలిపారు. ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ జాతీయ స్టేడియంలో ఈ నెల 21,22 తేదీల్లో జాతీయ స్థాయి పాఠశాల బ్యాండ్ పోటీలు నిర్వహించారు. దీనిలో దేశ వ్యాప్తంగా 14 పాఠశాలలకు చెందిన బృందాలు బ్యాండ్ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీల్లో బాలుర విభాగంలో పెదతాడేపల్లికి చెందిన గురుకుల పాఠశాలకు జాతీయ స్థాయిలో రెండవ స్థానం సాధించిందన్నారు. సౌత్ జోన్ తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను సాంఘీక సంక్షేమ శాఖ గురుకులాల సెక్రటరీ మహేష్ కుమార్, రాష్ట్ర సమగ్ర శిక్షణ అభియాన్ అధికారి శ్రీనివాసరావు, రాష్ట్ర దేవాదాయ, ఉప ముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్. పి.ప్రశాంతి, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. .వెంకటరమణ, డిసిఓ సంజీవరావు, ఎంఈఓ హనుమ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

విమలక్క పోరాటాలు నేటి తరాలకు ఆదర్శం

విశాలాంధ్ర -ముసునూరు: దున్నేవాడిదే భూమి అనే నినాదంతో పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో భూ పోరాటాలు చేసిన విమలక్క నేటి తరాల వారికి ఆదర్శమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు అన్నారు. మండలంలోని వేల్పుచర్ల గ్రామంలో మంగళవారం విమలక్క 15వ వర్ధంతి నిర్వహించారు. విమలక్క స్మారక స్థూపం వద్ద చలసాని వెంకటరామారావు ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. విమలక్క చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమలక్క వేల్పుచర్ల బలివే రంగంపేట, వెంకటాపురం తదితర గ్రామాల్లోని పేద ప్రజల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు జరిపి వారికి భూమి దక్కేలా చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె తన ఆస్తిని కూడా గ్రామ అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి విరాళంగా ఇచ్చి భావితరాలకు మరింత ఆదర్శం అయ్యిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నేటికీ 30 వేల ఎకరాల బంజర భూమి రైతులు సాగులో ఉందని, సిపిఐ పోరాటాల ఫలితంగా 15వేల ఎకరాలకు హక్కు పట్టాలు వచ్చాయని, ఇంకా 15 వేల ఎకరాలకు రావాల్సి ఉందని ఆయన అన్నారు. రైతుల హక్కుల కోసం భారత కమ్యూనిస్ట్ పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటుందని,ఈ నెల 30వ తేదీన అసంపూర్తిగా ఉన్న చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టనున్నట్లుఆయన తెలిపారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ రైతులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఐ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదవాడి చేతిలో భూమి ఉంటేనే గ్రామాల అభివృద్ధి తద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని విమలక్క సిద్ధాంతం అని అన్నారు. ఫిబ్రవరి 12న సిపిఐ, రైతు సంఘాల ఆధ్వర్యంలో సాగులో ఉన్న అటవీ బంజేరు భూముల రైతులకు హక్కు పట్టాలు ఇప్పించేందుకు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. నూజివీడు నియోజకవర్గంలోని సుమారు 10 వేల ఎకరాల అటవీ బంజర భూములు సాగుదారులు తమ హక్కు పట్టాల సాధనకై ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. అనంతరం పార్టీ కోసం కృషి చేసిన కార్యకర్త, గ్రామస్తుడు అబ్బూరి రంగారావుకు చలసాని రామారావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విమలక్క వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అందించే స్మారక బహుమతిని చలసాని జగన్నాధరావు తరఫున చలసాని వెంకట రామారావు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నూజివీడు పట్టణ కార్యదర్శి చాట్ల పుల్లారావు, ఇస్లావతు శ్రీరాములు, ఇస్లావతు రాము, స్థానిక బ్యాంకు ఫీల్డ్ అసిస్టెంట్ లోకేశ్వర రావు, ఉడితీయ రాము, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రీసర్వే వేగవంతంగా పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర -భీమవరం: పెండింగ్‌లో ఉన్న రీసర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డి అన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న రీ సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చాంబర్ నుండి రెవిన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ దశల్లో ఉన్న రీసర్వేకు సంబంధించిన పది ఫార్మేట్స్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నర్సాపురం మండలం చిట్టవరం గ్రామంలో ఫైనల్ ఆర్ ఓ ఆర్ పెండింగ్ వెంటనే క్లియర్ చేయాలని మండల తహసిల్దార్‌ను ఆదేశించారు. పెనుమంట్ర మండలం జుత్తుగ, పెనుగొండ మండలం నడిపూడి, పాలకోడేరు మండలం గరగపర్రు, నరసాపురం మండలం సరిపల్లి గ్రామాల్లో కరెక్షన్ మాడ్యూల్ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. వరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం కు సంబంధించి తహసిల్దార్, విఆర్ఓ లాగిన్లలో హక్కుదారుల బౌండరీస్ అప్డేషన్ వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ బి శివన్నారాయణ రెడ్డి, నరసాపురం తాడేపల్లిగూడెం ఆర్డీవోలు అచ్యుత్ అంబరీష్, కె. చెన్నయ్య లు, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టరు కానాల మాదూర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల ర్యాలీ

విశాలాంధ్ర -నూజివీడు టౌన్ : ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022ను రద్దు చేయాలని కోరుతూ నూజివీడులో న్యాయ వాదులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. కోర్టుల వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ, పీజీ సెంటర్, చిన్న గాంధీ బొమ్మ, బస్టాండ్, రాజీవ్ సర్కిల్ వరకు కొనసాగింది. అనంతరం కోర్టు వద్దకు చేరుకుంది. ఈ ర్యాలీలో న్యాయవాదులు, ఇందుపల్లి సత్య ప్రకాష్, బోగోలు చంద్రశేఖర్, మన్నం రమేష్, నక్కనబోయిన మురళీకృష్ణ, కేజే డిక్సన్, మల్లవల్లి రమేష్, మహిళ న్యాయవాదులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు మెరుగైన వైద్యం

విశాలాంధ్ర - ఉంగుటూరు: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని ఉంగు టూరు ఈవోపీఆర్డి షేక్ షంషుద్దీన్ అన్నారు. మంగళ వారం ఉంగుటూరు హైస్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉంగుటూరు గ్రామపంచాయతీ కార్యదర్శి కాకర్ల వెంకటగిరిధర్ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. సుమారు 300 మందికి రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ అంజనేయ బాబు, కార్యదర్శి కె.వి గిరిధర్, విజయ్, వైద్యులు,ఆశా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, గ్రామపంచాయతీ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 2,37,139 మంది ఓటర్లు

విశాలాంధ్ర- నూజివీడు : నూజివీడు నియోజకవర్గం లో 237139 మంది ఓటర్లు ఉన్నట్లు నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. ఓటర్ లిస్టుల తుది జాబితాపై బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజకీయపక్షాలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 1,17,398 మంది పురుష ఓటర్లు, 1,19,730 మంది మహిళా ఓటర్లు, 11 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు.5552 మంది యువత కొత్తగా ఓటు నమోదు చేసుకున్నారు అని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు వరకు చేర్పులు తొల గింపు లకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఈనెల 25వ తేదీన నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ప్రతిపోలింగ్ స్టేషన్ దగ్గర పలు కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

చవ్వాకుల దిలీప్ వాగ వెంకట కృష్ణ మోహన్, తండ్రి : చవ్వాకుల హనుమంతరావు, డోర్ నెం.19-10-08రు, వరుణ్ చరణ్ టవర్స్, 1వ అంతస్తు, గాంధీ బొమ్మ ఎదురుగా, చిన్ని వారి వీధి, భీమవరం మున్సిపల్ ఏరియా, ప.గో.జిల్లా,ఆంధ్ర, అను నేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నేను ఒరిజినల్ పాస్‌పోర్టు (నెం.H3596119 గలది) కలిగి ఉన్నాను. ది.11.01.2024 తేదీన సదరు పాస్‌పోర్టును ఒక కవరులో పెట్టుకుని జిరాక్స్ తీయించుటకు తాలూకా ఆఫీసు దగ్గరలో గల జిరాక్స్ షాపుకు వెళ్ళుచుండగా మార్గమధ్యములో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పెట్టిన కవరు జారిపడిపోయినది. ఎంతవెదికినను దొరకలేదు. కావున ఎవరికైనను దొరికిన యెడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.

CHANGE OF NAME

I, NANNETI SUDHEER KUMAR, S/o. Nanneti Subhakara rao, Resident of D. No. 9-64, Pedapeta, Dirusumarru village, Bimavaram Mandal,West godavari district A.P-534239. I have changed my name from NANNETI SUDHEER (Old name) To **NANNETI SUDHEER KUMAR** (new name) Hence after all my documents and correspondence will be continue with my new name **NANNETI SUDHEER KUMAR.**

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

పెచ్చెర్ల సత్యనారాయణ రాజు S/o. పెచ్చెర్ల వెంకటపతి రాజు ప్లాట్‌నెం.జి1, డోర్‌నెం.24-42-3, సాయిఆదిత్య ప్లెజంట్, కలేకూరివారి వీధి, శ్రీరాంపురం, భీమవరం సిటీ, పశ్చిమగోదావరి జిల్లా . నేను ది. 05. 01.2024 వ తేదీన పద్మప్రియ కలర్ ల్యాబ్ వద్ద ఫోటో తీయించుకుని నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. E4592735ను జిరాక్సు తీయించుకుని ఒక కవరులో పెట్టుకుని వస్తుండగా మార్గమధ్యంలో జారిపడినది. నేను మరలా మార్గమధ్యంలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ఎంత వెదికనా నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు గల కవరు దొరకలేదు. నా ఒరిజినల్ పాస్‌పోర్టు దొరికిన వారు పైన తెలిపిన అడ్రసులో అందచేయప్రార్థన.

31న చలో విజయవాడ జయప్రదం చేయాలి

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి

విశాలాంధ్ర-తణుకు: ముఖ్యమంత్రి జగన్ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 31 న మద్యంపై యుద్ధం పేరుతో చేపట్టిన ఛలో విజయవాడ విజయవంతం చేయాలని ఏపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి కోరారు. మంగళవారం పైడిపర్రులో మహిళా సమాఖ్య తణుకు ఏరియా అధ్యక్షురాలు సావారపు దేవి ఇంటి వద్ద మహిళా సమాఖ్య తణుకు ఏరియా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పుష్పకుమారి మద్యంపై యుద్ధం చలో విజయవాడ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు వైసీపీ అధికారంలోకి వస్తే అంచెలంచెలుగా మద్యం షాపులు తగ్గిస్తూ 2024 నాటికి రాష్ట్రంలో మద్యం అమ్మకాలు లేకుండా చేస్తామన్న ముఖ్యమంత్రి జగన్ వాగ్దానం అమలు కాలేదన్నారు. పైగా ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహిస్తూ నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాలను గుల్ల చేస్తున్నదన్నారు. మద్యనిషేధంపై మహిళలకు ఇచ్చిన హామీని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ తక్షణమే మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరుతూ మద్యం పై యుద్ధం పేరుతో ఈనెల 31న మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో విజయవాడకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని పుష్పకుమారి కోరారు.ఏపి మహిళా సమాఖ్య తణుకు ఏరియా అధ్యక్షురాలు సావారపు దేవీ, కార్యదర్శి వలవల అరుణకుమారి, పిండి సత్యవతి,పట్టపు కృష్ణవేణి,మేకా వెంకటలక్ష్మి, అడపా శ్రీలక్ష్మి, దెయ్యాల లక్ష్మీదేవి, మీసాల జయలక్ష్మి,కవల మంగతాయారు,కోలా రత్నకుమారి,అరవపల్లి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పోరాట కరదీపిక విశాలాంధ్ర

విశాలాంధ్ర-నరసాపురం: ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కార సూచనలు అందజేయడంలో విశాలాంధ్ర అగ్ర పీఠాన ఉంటుందని ప్రముఖ వైద్యులు బళ్ళ మురళి అన్నారు. విశాలాంధ్ర తెలుగు దిన పత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీనిడాక్టర్ బళ్ళ మురళి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి మాట్లాడుతూ విశాలాంధ్ర తెలుగు దిన పత్రిక పేపర్ యాజమాన్యానికి, నరసాపురం నియోజకవర్గ ప్రజలకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియ జేశారు. ఈ పత్రిక దినదినాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. "విశాలాంధ్ర"నిజాన్ని నిర్భయంగా రాస్తూ ముందుకు సాగుతున్న పత్రిక అని, ఇలాంటి పత్రికల వల్ల సమాజంలో పత్రికా విలువలు కాపాడ బడుతున్నాయన్నారు.పత్రికా యాజమాన్యానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో "విశాలాంధ్ర" నరసాపురం విలేకరి కొండబాబు, టీడీపీ సీనియర్ నాయకుడు అధికారి కిరణ్, ఒడురి పండు,తులసి ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలోని ఉద్యోగ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు నగర పాలక సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)నాయకులు 27 డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని ఏలూరు జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.నగర పాలక సంస్థలో ఉద్యోగం చేస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలని, యూనియన్ నాయకులు బండి వెంకటేశ్వరరావు, ఏ అప్పలరాజు, బి నారాయణరావు, కలెక్టర్‌ను కోరారు. కారుణ్య నియమకాలు ఇవ్వడంలో నగర పాలక సంస్థ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు కలెక్టర్ కు తెలిపారు. ఆదాయం సంపాదించే కుటుంబ పెద్ద మరణించడం వల్ల ఆ కుటుంబానికి ఆర్థిక వనరులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఆ కుటుంబంలో అర్హత ఉన్న వారికి కారుణ్య నియామకం ఇచ్చే విషయంలో నగరపాలక సంస్థ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఎన్ ఎం ఆర్ లకు ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బందికి వారాంతపు సెలవుతోపాటు పండుగ సెలవులు జాతీయ పండుగ సెలవులు ఇవ్వాలని ఎస్సార్ ల వద్ద పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి 8 గంటల పని విధానమును అమలు చేయాలని వారు కోరారు.నాయకులు సమర్పించిన వినతి పత్రంపై వినతి పత్రంలో పేర్కొన్న 27 అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి కమిషనర్ కు వినతి పత్రంలోని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేశారు. సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ కు యూనియన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

నేతాజీ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

విశాలాంధ్ర -భీమవరం: నేతాజీ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ఆయన జయంతి జనవరి 23వ తేదీని దేశ్ ప్రేమ దివాస్ గా కేంద్రం ప్రకటించాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.సుందరరామరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్ పిలుప ునిచ్చారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అధ్వర్యంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో మంగళవారం నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో కదంతొక్కి బ్రిటీష్ వారిపై వీరోచిత పోరాటం చేసి భారతీయుల్లో దేశ భక్తిని రగిలించిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ బోస్ అన్నారు. ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి లంక కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనసేన నాయకులు ఉండవల్లి రమేష్ నాయుడు, దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంట సుందర్ కుమార్, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తదితరులు మాట్లాడారు. తొలుత నేతాజీ చిత్ర పటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు నాయకులు పి.గోపాలరాజు, చినిమిల్లి వీరబాబు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ డివిజన్ కార్యదర్శి దండు శ్రీనివాసరాజు, కనుమూరి వెంకటపతిరాజు, డి.శ్రీనివాస్, తిరుమాని వనమయ్య, వాటాల కోటేశ్వరరావు, ప్రజానాట్యమండలి కళాకారులు తిరుమాని కామేశ్వరరావు, ఛాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

బంద్ నిలిపివేత

విశాలాంధ్ర- ఏలూరు: అంగన్వాడి కార్యకర్తలు సమ్మె విరమించిన నేపథ్యంలో 24వతేదీన తలపెట్టిన బంద్ నిలిపి వేసినట్లు వామపక్ష నేతలు తెలిపారు. మంగళవారం స్థానిక స్ఫూర్తి భవన్ సిపిఐ జిల్లా కార్యాల యంలో సిపిఐ,సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 42 రోజుల అంగన్వాడి మహిళల సమ్మె చారిత్రాత్మకం అన్నారు. సమ్మె ప్రారంభించిన నాటి నుండి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు షోకాజ్ నోటీసులు, టెర్మినేట్ లెటర్లు, ఎస్మా చట్టం ప్రయోగించడం, ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించి నప్పటికీ, అనేక ఇబ్బందులను సైతం ఎదుర్కొని రాష్ట్రంలో అంగన్వాడీ మహిళలు పోరాడి విజయం సాధించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి పట్టుదలకు పోయి 42 రోజులు ఆడపడు చులను, చివరకు పండుగ దినాలలో కూడా రోడ్లపైనే కూర్చోబెట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో అంగన్వాడీల సమ్మె ఇతర ఉద్యోగ కార్మికులకు, స్ఫూర్తిదాయ కంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి బద్ద వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కైకలూరు, కలిదిండి సెంటర్లో కైకలూరు నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్మచ్చ వెంకట్ రాజు (వెంకట్) ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు కలిసి ప్రారంభించారు. కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి), జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ నల్లగోపుల చలపతి ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెన్మచ్చ త్రినాధరాజు, కైకలూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వర్రే హనుమాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన గోదావరి జోనల్ కమిటీ మెంబర్‌గా పవన్

విశాలాంధ్ర - గణపవరం: జనసేన పార్టీ ఎన్నికల ప్రణాళికలో భాగంగా గోదావరి జోనల్ కమిటీని రాష్ట్ర జనసేన పార్టీ అధిష్టానం ప్రకటించిందని అందులో భాగంగా గణప వరం గ్రామానికి చెందిన తోట పవన్ జనసేన పార్టీ గోదావరి జోనల్ కమిటీ సభ్యునిగా ఎంపికయ్యారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జోనల్ కమిటీ సభ్యుల్ని ఎన్నుకున్నారని రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పి. హరిప్రసాద్ మంగళ వారం ప్రకటనలో తెలిపారు. ఎన్నికైన తోట పవన్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. జనసేన సైనికులు ప్రతి ఒక్కరు పార్టీ విజయానికి కృషిచేసి జనసేనను అధికారంలోకి తీసుకురావాలని కోరారు.

నిర్వాసిత కాలనీలో ఆర్పీ పట్నాయక్ పర్యటన

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : మండలంలోని తాడువాయి పంచాయతీ పరిధిలోని చల్లావారి గూడెం పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసిత కాల నీలో ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ మంగళవారం పర్యటించారు. త్వరలో ఆయన కథ, రచయిత ,దర్శకుడిగా తెరకెక్కనున్న ఓ చిత్రానికి సంబం ధించిన కథ కోసం ఆయన నిర్వాసిత కాలనీలో పర్యటించి వారి స్థితిగతులను, వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.అతి త్వరలోనే ఈ ప్రాంత పరిసరాలలో షూటింగ్ చేసే అవకాశం ఉన్నట్లు కాలనీ వాసులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ యూత్ అధ్యక్షుడు బద్దె.ప్రేమ్ కుమార్, కమిటీ సభ్యులు చింతపల్లి వీర బ్రహ్మం, పెరుమాళ్ల నరసింహరావు, మిరియాల పుల్లారావు, వలపర్ల శ్రీనివాస్,ప్రసన్న కుమార్,వీర ప్రకాశ్ ప్రవీణ్ ,అభి, వీరేంద్ర, ముఖేశ్ వర్ధన్, మహేష్, చింటు తదితరులు ఉన్నారు.

శిలాఫలకాలతో ప్రజలను మోసం చేసిన వైసీపీ

విశాలాంధ్ర- నరసాపురం: ముఖ్యమంత్రి జగన్, నర్సాపురం ఎమ్మెల్యే ముదునూరు ప్రసాద్ రాజు రూ.3,200 కోట్లు అభివృద్ధి అంటూ శిలాఫలకాలు వేసి 14 నెలలు గడిచినా ఆ పనులను ప్రారం భించ కుండా నర్సాపురం ప్రజల్ని మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు మండి పడ్డారు. వీరిద్దరి మోసాలను నిరసిస్తూ చెవిలో పువ్వులు పెట్టుకుని టిడిపి శ్రేణులతో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఆర్డీవో అంబరీష్ కు ఫిర్యాదు చేశారు. వీరిద్ద రు ప్రజలకు చేసిన మోసాలకు న్యాయం చేయాలని ఆయనకు విన్నవించారు. అనంతరం బందారు మీడియాతో మాట్లాడుతూ ఓటు వేసి గెలిపించిన ప్రజల్ని ఎమ్మెల్యే ముదునూరి మూడుసార్లు దగా చేశారన్నారు. జిల్లా కేంద్రం భీమవరం తరలిపోవడానికి, మెడికల్ కాలేజీ పాలకొల్లు వెళ్లడానికి, ముదునూరే కారణమన్నారు. సీఎంను తీసుకొచ్చి రూ. 3,200 కోట్లతో హార్బర్, వశిష్ట వారధి వాటర్ గ్రిడ్ ఆక్వా యూనివర్సిటీ వంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించి మరోసారి ప్రజల్ని మోసం చేశారని విమర్శించారు.

యువగళం పాదయాత్ర హామీలు అమలు చేస్తాం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : యువగళం పాదయాత్ర ద్వారా ఇచ్చిన హామీలన్నీ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగు తుందని పోలవరం నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జి బొరగం శ్రీనివాస రావు పేర్కొన్నారు. కొయ్యల గూడెం పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పట్టణ, మండల అనుబంధ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పరిపాలన పోయి సుపరిపాలన రావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని తెలిపారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేష్ఠ రామకృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్, ఏలూరు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ కార్యకర్త వీర్రాజుకు పరామర్శ

విశాలాంధ్ర-ముసునూరు: అనారోగ్యంతో మంచంలో ఉన్న వేల్పుచర్ల గ్రామవాసి, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త చిన్నం వీర్రాజుని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు పరామర్శించారు. వీరితోపాటు సిపిఐ నూజివీడు నియోజకవర్గం కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి చాట్ల పుల్లారావు, పార్టీ సభ్యులు ఒరుగు శ్రీనివాసరావు, అబ్బూరి రంగారావు, శ్రీరాములు, రాము తదితరులు ఉన్నారు.

పోలింగు స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -వీరవాసరం: పోలింగు స్టేషన్లలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు ప్రశాంతి ఆదేశించారు. మంగళవారం మండలంలోని చింతలకోటిగరువు, నడపనవారి పాలెం, తోలేరు, పడమటిపాలెం పోలింగు స్టేషన్లలను

కలెక్టరు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలన చేశారు. నడపనవారి పాలెం, పడమటిపాలెంలో ఉన్న పాఠశాల భవనాల్లో మిగిలి ఉన్న పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పోలింగు స్టేషన్లు వెళ్లడానికి రావడానికి వేరు, వేరు ద్వారాలు గాని, ఒకటే పెద్ద ద్వారం ఉంటే పార్టిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాగే మహిళలకు, పురుషులకు వేరు వేరు టాయిలెట్స్ ఉండాలని, ఒకే టాయిలెట్ ఉంటే పురుషులకు తాత్కాలిక టాయిలెట్ ను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. తుది ఓటర్ల జాబితా ఆధారంగా ప్రతి మండలంలో సంబంధిత తహశీల్దార్లు రెండు, మూడు వేరు వేరు ప్రాంతాల్లో సంబంధిత జాబితా ఆధారంగా పలు ఓటర్లులను పరిశీలన చేసుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధికారులను సూచించారు. ఆమె వెంట ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, తహశీల్దారు యం సుందరరాజు, యంపిడివో కె జ్యోతి, మండల సర్వేయరు, రెవిన్యూ ఇన్స్పెక్టరు, సూపర్వైజర్లు, బిఎల్వోలు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యువతలో పోరాట స్ఫూర్తిని నింపిన సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: స్వాతంత్ర్యం అనేది ఒకరు ఇచ్చేదికాదు, పోరాడి సాధించుకునేది అని యువతలో స్ఫూర్తి నింపడమే కాక దేశంకోసం చావడానికి సాహసం చేయకపోతే దేశంలో బ్రతికే హక్కు ఎక్కడిదని ప్రశ్నించిన ధీరుడు నేతాజీసుభాష్ చంద్రబోస్ అని విశ్వహిందూ పరిషత్ నాయకుడు కే.వి.ఆర్.

సత్యనారాయణ, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 127వ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన బోసుబొమ్మ కూడలిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి విశ్వహిందూ పరిషత్ సభ్యులు కె.వి.ఆర్.సత్యనారాయణ, కె.దుర్గాప్రసాద్, బి.కె.విశ్వనాథ్, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ, గౌలుగూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వి.హెచ్.పి సభ్యుడు కేవిఆర్ సత్యనారాయణ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారతీయుల గుండెల్లో చిరస్మరణీయునిగా నిలచి ఉంటారని అన్నారు.

ఆక్వా రైతు సమస్యల పరిష్కారం కోసం త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తాం

విశాలాంధ్ర - పాలకొల్లు : ఆక్వా రైతు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న, పాలకొల్లు పట్టణంలో నిర్వహించిన ఆక్వా రైతు 2కే ర్యాలీ కార్యక్రమానికి రాష్ట్రంలో పలు జిల్లాల నుండి, పెద్ద ఎత్తున తరలివచ్చి, సంఘీభావం తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఆక్వా రైతుకు, జై భారత్ క్షీరారామ ఆక్వా రైతుసంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు కృతజ్ఞతలు తెలియజేసారు. మంగళవారం పాలకొల్లు జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో.. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. త్వరలో పాలకొల్లు నుంచి భీమవరం వరకూ, 2000 మంది ఆక్వా రైతులతో బైక్ ర్యాలీ నిర్వహిస్తామని, కలెక్టర్ కు వినతిపత్రం అందించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ బోణం చినబాబు, జాయింట్ సెక్రెటరీ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బేటి పడావో బేటి బచావోపై అవగాహన

విశాలాంధ్ర-భీమడోలు: భేటీ పడావో, బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా భీమడోలు గ్రామపంచాయతీ పరిధిలో సమాజ భాగస్వామ్యంతో అవగాహన కోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ డి సి పి ఒ సూర్య చక్రవేణి మాట్లాడుతూ పిల్లల పెంపకం పై తల్లి తండ్రులు సరైన అవగాహన ఉండాలి అని, వారి

భవిష్యత్తు కు బంగారు బాట వేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, దిశ వన్ స్టాప్ నిర్మలా, మాన్ సింగ్, అధిక సంఖ్య లో మహిళలు పాల్గొన్నారు.

గ్రామంలో ప్రజలు వ్యాధుల బారిన పడవద్దు

విశాలాంధ్ర - గణపవరం: గ్రామంలో ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని దాని వలన ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారని గణపవరం మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు, సరిపల్లె గ్రామ సర్పంచ్ చనుమూరి లక్ష్మీ భవాని శివ ప్రసాద్ అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ పరిధిలో అన్ని

ఏరియాల్లో దోమల నివారణకు మందును పిచికారి చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి దైబాల రామాంజనేయులు పర్యవేక్షించినట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు పరిసరాలు శుభ్రపరుచుకుని ఏ విధమైన చెత్తాచెదారం లేకుండా చూడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు చనుమూరు శివ ప్రసాద్, కొరువాడ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-తణుకు : తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ సహకారంతో పట్టణంలో 408వ రోజు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు నారా లోకేష్ జన్మదినోత్సవం

సందర్భంగా పేదలకు అన్న దానం చేశారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, తెలుగుదేశం పార్టీ నర్సాపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి ఒమ్మి రాంబాబు, భీమదేని సుబ్బారావు, కొప్పినిడి శ్రీనివాస్, బట్టువిల్లి నాగరాజు, మాజీ మాజీ కౌన్సిలర్ సప్పా వీర రాఘవులు, పాల నాగేశ్వరరావు, కకిలేటి హరినాథ్, మట్టా వెంకట్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ గర్జనసభ

విశాలాంధ్ర-చాట్రాయి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలహీన వర్గాల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ గుర్తు చేశారు. మంగళవారం చాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామంలో తెలుగు రైతు మహిళా జిల్లా కార్యదర్శి మాదాసు చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన బీసీ గర్జన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గడచిన నాలుగు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఫ్యూడల్ భూస్వామ్య పాలన కొనసాగిస్తున్న నేపథ్యంలో తెలంగాణ లో పటేల్ పట్వారీ వ్యవస్థ ఆంధ్రలో కరణం మునుసుబులు దళితులు బడుగు బలహీన వర్గాల వారిని పీల్చి పిప్పి చేసుకుంటుండగా స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు 1983 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి భూస్వామ్య ఫ్యూడల్ బంధనాలను తొలగించి సగభాగంగా ఉన్న బలహీన వర్గాల వారికి దళితులకు సామాజిక రాజకీయ గౌరవాన్ని గుర్తింపుని ఇచ్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం బీసీ ల బాధ్యత అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మం టిడిపి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పలగాని దుర్గారావు మరిడి చిట్టిబాబు తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మొరంపూడి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కలిదిండి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళం రథసారధి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుక తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వ

ర్యంలో ఘనంగా జరిగాయి. మంగళవారం మండలంలోని మట్టగుంట గ్రామంలో లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలపై చిత్తూరు జిల్లా నుండి విజయనగరం జిల్లా వరకు 226 రోజుల పాటు 3132 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ఈ రాష్ట్రంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు ముఖ్యంగా రైతులు పడుతున్న ఇబ్బందులను, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న యువ నాయకుడు లోకేష్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ చక్రవర్తి, మాజీ డిసి వైస్ చైర్మన్ నాగేడి వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో : తెదేపా పట్టణ కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి లోకేష్ పుట్టినరోజు వేడుకలు నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం

పార్టీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ పుట్టినరోజు వేడుకలో రాష్ట్ర, పట్టణ, మండల గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బుట్టాయిగూడెం మండలంలో మొడియం సూర్యచంద్రరావు మెట్టగూడెం

గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం బుట్టాయిగూడెంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సూర్యచంద్రరావు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో లోకేష్ రాష్ట్ర ప్రజల కష్టాలను తెలుసుకున్నారని రాబోవు రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు.

జంగారెడ్డిగూడెంలో: టీడీపీ హయాంలో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కే దక్కుతుందని పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ అన్నారు. నారా లోకేష్ పుట్టిన

రోజు కార్యక్రమాన్ని పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ టీడీపీ కార్యాలయంలో పుట్టినరోజు కేక్ కట్ చేశారు. అనంతరం టీడీపీ పట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ మాట్లాడుతూ నారా లోకేష్ యువ గళం పేరుతో తలపెట్టిన పాదయాత్రకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, పెనుమర్తి రామ కుమార్, బొబ్బర రాజ్ పాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన మాజీ ఏఎంసి చైర్మన్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాపా

మాట్లాడుతూ రాత్రనకా పగలనకా తెలుగుదేశం పార్టీ విజయం కోసం కష్టపడుతున్న నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి , బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి నిరుద్యోగులు కోసం అందరూ మద్దతు తెలిపి భారీ మెజార్టీతో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమవరంలో: తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని భీమవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందు కూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో టిడిపి జనసేన నాయకులు కేకును కట్ చేసి

శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి జనసేన అధ్యక్షులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, చెనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అతి చిన్న వయసులోనే వచ్చిన పదవులను బాధ్యతాయుతంగా సద్వినియోగం చేసుకున్నారని భారతదేశంలోనే ఏరాజకీయ నాయకుడు నిర్వహించలేని యువగళం పాదయాత్రను నిర్వహించి వైసీపీ అరాచక ప్రభుత్వ అవినీతిని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి నవశకానికి నాంది పలికారని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేంద్ర శ్రీనివాస్ మాట్లాడారు. జనసేన నాయకులు బందారు శ్రావణి, టిడిపి నాయకులు మెరగాని నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలిదిండిలో: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ గళం రథసారథి నారా. లోకేష్ జన్మదిన వేడుకలు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పోకల. జోగిరాజు ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కలిదిండి సెంటర్లో కొడాలి.

వినోద్, జోగిరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, ఆంద్రాజు. శ్రీనివాస్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు చిత్తూరు జిల్లా నుంచి విజయనగరం జిల్లా వరకు యువ గళం పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. లోకేష్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లంక. రత్నారావు, కురెళ్ళ. ఏడుకొండలు, టిడిపి పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో: రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని తెలుగు యువత కౌరు శివకృష్ణ అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

జన్మదిన వేడుకలు మండలం లోని నవుదూరు సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన అనంతరం లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి నాగేశ్వరరావు, మైగాపుల నాయుడు, నెక్కంటి సూర్యానారాయణ చౌదరి, కాటూరి రామకృష్ణ, మేక ప్రసాదు, కాళ్ళ శివయ్య, దంపనబోయిన శ్రీను,ఏలూరు సుబ్బారావు, కడలి సత్యనారాయణ, మేక సుబ్బారావు, వెంద్ర చినబాబు, మల్లుల రవి, కౌరు శివ, కుదుపూడి పెద్దిరాజు, సంబలదీవి కనకం, పంపన అబ్బులు, మైగాపుల రాంబాబు, యాలబండి నారాయణమూర్తి, చిన్నే శ్రీను కొడమంచిలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండవల్లిలో : మాజీ మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం మండవల్లి గ్రామంలో తెలుగుదేశం యువ నాయకుడు కొడాలి వినోద్ ఘనంగా నిర్వహించారు. మండవల్లి సెంటర్లోని

అంబేద్కర్ విగ్రహం వద్ద కొడాలి వినోద్ సహకారంతో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్, అన్నసమర్పణ చేసి లోకేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి టిడిపి-జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నారగాని నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ గూడవల్లి కోటేశ్వరరావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు విష్ణుమూర్తిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయిలో : నారా లోకేష్ యువగళం యాత్రతో నవ శకానికి నాంది పలికారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి కొనియాడారు. మంగళవారం నారా లోకేష్ పుట్టిన రోజు

సందర్భంగా మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలో కేక్ కట్ చేశారు. ఈ సభలో మందపాటి మాట్లాడుతూ. లోకేష్ యువగళం పాదయాత్ర తో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ లో నూతనోత్తేజం వచ్చిందన్నారు. కార్యక్రమంలో కృష్ణ మిల్క్ యూనియన్ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు మాజీ ఎంపీపీ కందుల కృష్ణ చిత్తపూరు మాజీ సర్పంచ్ కొత్తపల్లి రాందాస్ చాట్రాయి గ్రామపార్టీ అధ్యక్షులు గద్దం ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ సిటీలో : వైసీపి ప్రభుత్వ అవినీతి అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నిర్వహించి యువత,

మహిళలు, కర్షక, కార్మికులకు భరోసా కల్పిస్తూ, బడుగు బలహీన వర్గాలకు చేదోడుగా నిలిచి అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ 226 రోజులు, 3132 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజలకు అండగా నిలబడినట్టు కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, శాసనమండలి మాజీ సభ్యులు చిక్కాల రామచంద్రరావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం రదసారథి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, రూరల్ నాయకులు పేరాబత్తుల రాజశేఖర్, నులుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురులో : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు పురస్కరించుకొని మంగళవారం నగరం గ్రామంలో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాలెం సుబ్బారావు

నివాసం వద్ద పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేకు కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో నగరం గ్రామ సర్పంచ్ జాలెం రమణ కుమారి, గుబ్బల నర్సింహా శెట్టి,కోళ్ల సురేష్ బాబు, రాయుడు శ్రీనివాస్, ముఖరం హుస్సేన్, వాసరాశి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు తాడి నరసింహా రావు స్వగృహం వద్ద తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అర్థాన్ని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అమలాపురం పార్లమెంటరీ ఇన్‌చార్జి గంటి హరీష్ మాధుర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్ చేసి నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, నడింపల్లి సుబ్బరాజు, దొమ్మేటి రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పి గన్నవరంలో : పి గన్నవరంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద టీడీపీ నాయకులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను

నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సమకూర్చిన పండ్లు, బ్రెడ్డు, బిస్కెట్ ప్యాకెట్లను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, పి గన్నవరం గ్రామ సర్పంచ్ బొండాడ నాగమణి, ఆరోగ్య కేంద్రంలోని రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి సంసాని పెద్దిరాజు, టిడిపి మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి ఈశ్వర్, నాయకులు రుద్ర గంగారావు, తమ్మన ప్రసాద్, పరమట సత్యనారాయణ, చీకట్ల రామకృష్ణ, బొరుసు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాజులూరులో: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను కాజులూరు మండల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. నారా లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు చుంద్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం కాజులూరు మండల

గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కేకులు కట్ చేసి బానా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వీర్రాజులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రజలకు నారా లోకేష్ సేవలు అవసరం ఎంతైనా ఉన్నాది అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-టి నరసాపురం : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని వైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు తెలిపారు. బొర్రంపాలెం సచివాలయం1లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మంగళవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ

వైద్య శిబిరంలో 400 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బూరుగగూడెం అభివృద్ధి పై సమాచారం

విశాలాంధ్ర - చాట్రాయి : బూరుగగూడెంలో పంచాయతీ రాజ్ శాఖ జరిగిన అభివృద్ధి పనులు విడుదలైన నిధుల....వివరాలు సమాచారం వచ్చిందని నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య తెలిపారు.సోమవారం సాయంత్రం ఆయన విశాలాంధ్ర తో మాట్లాడుతూ.చాట్రాయి మండలం బూరుగగూడెం గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు విడుదలైన నిధులు గురించి పంచాయితీ రాజ్ శాఖ వారు ఇచ్చిన లెక్కల ప్రకారం గ్రామంలో 15 గ్రావెల్ రోడ్లకు 22 లక్షల 25 వేల రూపాయల నిధులతో అభివృద్ధి జరిగినట్లు

సమాచారం ఇచ్చారన్నారు. ట్రిప్పు గ్రావెల్ ధర 400 రూపాయలు అనుకుంటే 5560 గ్రావెల్ ట్రిప్పులు వస్తాయన్నారు.సుమారు ఎనిమిది కిలోమీటర్ల పొడవు పైగా రోడ్లను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. నాలుగు మీటర్ల వెడల్పు అర మీటర్ల ఎత్తులో కనీసం పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు.5560 గ్రావెల్ ట్రిప్పులు తోలేరా లేదా. పనులు జరిగాయ జరగకుండానే నమోదు చేయించారా అనేదానిపై ఉన్నత స్థాయి నిపుణుల బృందంతో పరిశీలన చేయిస్తామన్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న మండల పరిషత్ పాఠశాలకు 20 లక్షల 69 వేల నిధులతో పనులు చేసినట్లు సమాచారం తెలిపారన్నారు.

లింగపాలెంలో లోకేష్ జన్మదిన వేడుక

విశాలాంధ్ర-లింగపాలెం : లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గరిమళ్ళ చలపతిరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని

అన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపించి లోకేష్ కు బహుమతిగా ఇస్తామని తెలిపారు. ధర్మాజీగూడెంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు పాతూరు. శ్రీనివాసరావు (స్వామి) పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని కొయ్యలగూడెం పట్టణంలో ఎంపీ యూపీ పాఠశాల వద్ద తహసీల్దార్ పి. నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకునే ప్రతి ఒక్కరు ఈవీఎం యంత్రాల ద్వారా ఓటు వినియోగించుకునే పద్ధతిని తెలుసుకోవాలని, అధికారులు ఇచ్చే సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మణిదీవ్య, వీఆర్వో అడపా రామ్మోహన్, వీఆర్ఏ జ్యోతి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సాహిత్యం జీవన తత్వానికి మార్గం

విశాలాంధ్ర -భీమవరం టౌన్: ఆధ్యాత్మికత, సాహిత్యం, సంగీతం మాన వుని జీవన తత్వానికి మార్గదర్శకాలని పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యా త్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం భీమవరం త్యాగరాజ భవనం నందు మంగళవారం నిర్వహించిన దివంగత

6వ పీఠాధిపతి కవిశేఖర డాక్టర్ ఉమర్ ఆలీషా 79వ వర్ధంతి సభకు ఆలీషా అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిత్య జీవితంలో అనేక వత్తిడులతో జీవన పయనాన్ని కొనసాగిస్తున్న మాన వుడు ఆధ్యాత్మికత, సాహిత్యం, సంగీతం పట్ల జ్ఞానాన్ని పెంపొందించుకుని తన జీవన విధానంలో ఆచరిస్తే మానసిక వత్తిడి తగ్గి ప్రశాంత జీవనం పొందుతా ర ని తెలిపారు. చిన్నతనంలోనే సాహితీ సేవను ప్రారం భించిన మహనీయుడు కవిశేఖర డాక్టర్ ఉమర్ ఆలీషా అని పేర్కొన్నారు. 18వ శతాబ్దంలో సమాజంలో స్త్రీల వెనకబాటు తనాన్ని గుర్తించి స్త్రీ జనోద్ధరణకు పాటు పడిన మహనీయుడు ఉమర్ ఆలీషా అని అన్నారు. సమాజాన్ని అధ్యయనం చేసిన ఆయన సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర సమరయోధుడిగా, కవి, రచయితగా మహిళాభ్యుద యానికి, హరిజనోద్ధరణకు నిరంతరం కృషి చేసారని వెల్లడించారు.కార్యక్రమంలో సమితి కార్యదర్శి దాయన సురేష్ చంద్రజీ, ఉపాధ్యక్షుడు త్సవటపల్లి మురళీకృష్ణ, కోశాధికారి వద్దాది శ్రీ వెంకటేశ్వర శర్మ, వేగేశ్న సత్యవతి, వడ్డి విజయలక్ష్మి, త్సవటపల్లి సాయి వెంకన్నబాబు, టివివి కృష్ణమూర్తి వానపల్లి రమేష్, దండు కృష్ణంరాజు, దండు సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి కృషి చేసింది టిడిపి

విశాలాంధ్ర - ముదినేపల్లి : బీసీల అభ్యున్నతికి పాటుపడింది తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎంపీపీ టిడిపి సీనియర్ నాయకులు వీరమల్లు నరసింహారావు పేర్కొన్నారు. మండలంలోని వడాలి గ్రామంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో జయహో బిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పుట్టినరోజు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు

మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బీసీల రాజకీయ , ఆర్థిక , సామాజిక , స్థితిగతులను పట్టించుకోలేదన్నారు. ఎన్టీఆర్ బీసీలకు 24 శాతం రిజర్వేషన్ కల్పించగాంచగా చంద్రబాబు నాయుడు 36 శాతంకు పొడిగించి కొనసాగించారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి 24 శాతానికి తగ్గించడంతో ప్రజాప్రతినిధుల పదవులు బీసీలు కోల్పోయారన్నారు. 18 వేల పదవులు తగ్గించి బీసీలకు వెన్నుపోటు పొడిచారన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు , టిడిపి నేతలు కొనగళ్ళ బుల్లియ్య , కొత్త నాగేంద్రబాబు , బొమ్మనబోయిన విజయలక్ష్మి నేటి వైసిపి విధానాలపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరమల్లు వెంకట సత్యనారాయణ, కొడాలి వినోద్, వెంకటరాజు, జనసేన నాయకులు బి వి రావు, చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి, బొర్రా చలమయ్య, చలసాని జగన్మోహన్రావు, దావు నాగరాజు , బొంగు రవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ప్రతి ఇంటికి జల్ జీవన్ మిషన్ ద్వారా స్వచమైన త్రాగునీరు అందించడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశం మందిరంలో సమీక్ష నిర్వహించారు. హర్ ఘర్ జల్ సంబంధించి గ్రామ సభలు జరుపని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్, యస్.ఈ గ్రామీణ త్రాగునీరు సరఫరా యస్. వి. వి సత్యనారాయణ సమీక్షించారు.

తెరుచుకున్న అంగన్వాడి కేంద్రాలు

విశాలాంధ్ర -లింగపాలెం: మండలం లోని అంగన్వాడీ కేంద్రాలు తెరుచుకున్నాయి. తమకు కనీస వేతనం ఇవ్వాలంటూ అంగన్వాడీలు42 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించటంతో అంగన్వాడీ కేంద్రాలను తెరుస్తున్నట్లు వారు తెలిపారు .అంగన్వాడి కేంద్రాలు తెరుచుకోవడంతో గర్భిణీలు చిన్నపిల్లల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.